జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

స్పెషల్ ఎడిషన్

Epaper.Edisangathi.com

సంపుటి: 4 - సంచిక: 334 । 27 జులై 2026 । । సోమవారం । । 4 పేజీలు



## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

(నిజామాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి)

నగరంలోని పలు రోడ్లు, వంతెనల అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సోమవారం హైదరాబాదులోని సచివాలయంలో కలిసి ప్రతిపాదనలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలోని దేవీ రోడ్డు, రైల్వే స్టేషన్, నాందేవాడ వంతెన (ఆర్‌వోబీ) పొడిగింపు (అదనపు పనులు) చేయాలని కోరడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ రైల్వే లైను దాటడానికి విజయ థియేటర్ మరియు నాందేవాడ వంతెన వద్ద కేవలం రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయ ని ఈ నేపథ్యంలో సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో ఎల్లమ్మ గుట్ట వద్ద మరొక రైల్వే రన్వే ఏర్పాటు చేయడం అత్యంత ఆవశ్యకమన్నారు. ఇందుకోసం రూ.170 కోట్లు మంజూరుకావాలన్నారు. అలాగే నిజామాబాదులోని రేడియో స్టేషన్ నుంచి ముదక్పల్లి పాత జిపి ఆఫీస్ వరకు రూ.30 కోట్లతో ఆర్ అండ్ బీ రోడ్డు కోసం ప్రతిపాదించడం జరిగింది. అలాగే వర్ని జంక్షన్ నుంచి నిజామాబాద్, డిచ్పల్లి, ఇందల్వాయి, భీమ్గల్ మీదుగా కమ్మర్పల్లి వరకు 107 కిలోమీటర్ల పొడవుతో కొత్త జాతీయ రహదారి ప్రతిపాదనను అందజేయడం జరిగింది.



## ఎస్సారెస్పీలో గల్లంతైన.. మరో మృతదేహం లభ్యం

(నిజామాబాద్ క్రైం, ఇదీ సంగతి)

ఎస్సారెస్పీ ముప్కాల్ లక్ష్మీ కాలువ హెడ్ రెగ్యులేటర్ వద్ద బ్యాక్ వాటర్‌లో గల్లంతైన యువకుల్లో నాలుగో మృతదేహం లభ్యమైంది. దీంతో ఈ ప్రమాదంలో గల్లంతైన నలుగురి జాడ ముగిసి, అందరి మృతదేహాలు వెలికితీసినట్లయింది. ఆదివారం లభించిన ముగ్గురితో పాటు, మరో గల్లంతైన నిజామాబాద్ ఆటోనగర్‌కు చెందిన అజీమ్ ఖాన్ మృతదేహాన్ని సోమవారం ఉదయం గజఈతగాళ్ల సహాయంతో పోలీసులు, అధికారులు వెలికితీశారు. కాగా, ఎస్సారెస్పీ హెడ్ రెగ్యులేటర్ వద్ద బ్యాక్వాటర్లో నీటిలో మునిగి నలుగురు యువకులు గల్లంతైన విషయం విధితమే. ఈ ఘటనలో మృతులు నిజామాబాద్ ఆటోనగర్కు చెందిన నజావత్ అలియాస్ అమ్ము, ఖలీం, మహారాష్ట్ర భోకర్ ప్రాంతానికి చెందిన ఖాజా రెహాన్గా ఇదివరకే గుర్తించారు. తాజాగా నాలుగో వ్యక్తి అజీమ్ ఖాన్ మృతదేహం కూడా లభించడంతో ఆటోనగర్ ప్రాంతంలో, మృతుల కుటుంబాలలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఎంపీ దిష్టిబొమ్మ దహనం చేసిన పీడీఎస్‌యూ

(నిజామాబాద్, ఇదీ సంగతి)




ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అధ్యక్షుడు డి.నిఖిల్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున నీట్ పేపర్ లీకేజ్ వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారు. ఆ త్యాగాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు విజయం సాధించామని ఒకవైపు ఆనందాన్ని వ్యక్తం చేస్తుంటే, చేవెల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి విద్యార్థి ఉద్యమాన్ని అవహేళన చేసినట్టు మాట్లాడుతూ వేరే దేశాల్లో అయితే తుపాకులతో కలుస్తారు అనే మాట సరైనది కాదని వారు మాట్లాడిన మాట వెనక్కి తీసుకొని విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ దేశానికి విద్యార్థులు వెన్నుముక్క నేటి బాలులే రేపటి భావి భారత పౌరులు ఉద్యమాలు ఎంతోమంది విద్యార్థులు నిరుద్యోగులకు స్ఫూర్తిగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఏరియా ప్రధాన కార్యదర్శి రాజు, కార్యదర్శి సిద్ధార్థ, ఏరియా మంగళీప్, ఆదిత్య, ఆనంద్, రూపక్, గోపాల్, మనోహర్ పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న 45వ డివిజన్ కార్పొరేట్



(నిజామాబాద్, ఇదీ సంగతి)

శ్రీశైలం మల్లికార్జున స్వామిని 45వ డివిజన్ కార్పొరేట్ బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్ దర్శించుకున్నారు. తాను కార్పొరేట్‌గా విజయం సాధించిన సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్నారు. 45వ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి జరిగి అందరిని చల్లగా చూడాలని ప్రార్థించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా తనతో పాటు పలువురు శ్రేయోభిలాషులతో వెళ్లినట్టు తెలిపారు.

## సరస్వతి పీఠాధిపతి స్వామి జాన్కంపేట్ కోనేరులు ప్రత్యేక పూజలు

(నిజామాబాద్, ఇదీ సంగతి)



ఎడపల్లి మండల జానకంపేట గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో గల పుష్కరినిలో పూజలు చేసి దేవాలయంలో స్వామివారి దర్శించుకున్నారు. దేవాలయ ప్రాంగణంలో నూతనంగా గిరి ప్రదక్షణ నిమిత్తం ప్రదేశాన్ని పరిశీలించి తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జానకంపేట గ్రామ ప్రజలు అర్చక.సిబ్బంది పాల్గొనడం జరిగినది. ఆలయ పూజారి కొండమాచార్యులు. కార్యనిర్వహణ అధికారి గింజుపల్లి వేణు. గ్రామస్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

జనం కోసం.. అక్షర సమరం
# ఇదీ సంగతి
27 జులై 2026 । సోమవారం । హైదరాబాద్ । 4 పేజీలు




# హైడ్రా నుంచి.. రంగనాథ్‌ను తప్పించండి

(సయ్యద్ మొబిన్, ఇదీ సంగతి)

రంగనాథ్‌ను ఉన్నపలంగా హైడ్రా కమిషనర్‌గా తప్పించాలంటూ హైకోర్టు ధర్మాసనం సీఎస్ సంజయ్ జాజుకు ఆదేశాలు జారీ చేసింది. ఆయన స్థానంలో ఓ ఐజీ స్థాయి అధికారికి బాధ్యతలు కట్టబెట్టాలని సూచించింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట పరిధిలోని సర్వే నెంబర్ 1,2లలో ఉన్న 40 ఎకరాల భూమికి సంబంధించి కోర్టు ధిక్కరణ కేసుపై ఇవాళ హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలోనే హైడ్రా కమిషనర్ అఫిడవిట్ దాఖలు చేస్తూ బేషరతుగా క్షమాపణలు తెలియజేశారు. కోర్టులు, దేశ న్యాయ వ్యవస్థపై తమకు ఎంతో నమ్మకం, అత్యున్నత గౌరవం ఉన్నాయని అందులో పేర్కొన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట పరిధిలోని సర్వే నంబర్ 1, 2లలో ఉన్న 40 ఎకరాల భూమిలోకి హైడ్రా సిబ్బంది ప్రవేశించలేదని, అక్కడ ఎలాంటి కూల్చివేతలు లేదా ఇతర చర్యలు చేపట్టలేదని అఫిడవిట్‌లో స్పష్టం చేశారు బేషరతుగా క్షమాపణలు కోరుతున్నట్లుగా పేర్కొన్నారు.

**ఇన్ని కోర్టు ధిక్కరణ పిటిషన్లా..!** అయితే, విచారణ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం రంగనాథ్ వ్యవహార శైలిపై కఠినమైన వ్యాఖ్యలు చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై ఇప్పటి వరకు దాదాపు 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలయ్యాయని ధర్మాసనం గుర్తుచేసింది. అదేవిధంగా లోతుకుంట భూమి విషయంలో సుప్రీంకోర్టు స్టేటస్ కో అమల్లోనే ఉందని, అండర్ టేకింగ్ తర్వాత కూడా మళ్లీ అదే స్థలంలోకి వెళ్లడం ఏంటని ప్రశ్నించింది. 'ఒకే ఒక్క అధికారిపై, ఇన్ని కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఎందుకు వస్తున్నాయి? నిబంధనలను పాటించకుండా, కోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పక్కనబెట్టి వ్యవహరించడం వల్లే కదా ఇన్ని పిటిషన్లు దాఖలవుతున్నాయి?' అని ధర్మాసనం ప్రశ్నించింది. ఒక వేళ రంగనాథ్ ఇలానే కొనసాగితే.. రూల్ ఆఫ్ లాకు అర్థం ఉండదని, పూర్తిగా తప్పుదోవ పట్టే ప్రమాదం కూడా ఉందని వ్యాఖ్యానించింది. అందుకే ఉన్నపలంగా తొలగించి ఐజి స్థాయి అధికారిని నియమించాలని పేర్కొంది.

## బకాయిల వసూళ్లపై విద్యుత్ శాఖ ప్రత్యేక దృష్టి..

(సయ్యద్ మొబిన్, ఇదీ సంగతి)

రెవెన్యూ బకాయిల వసూళ్లను మరింత వేగవంతం చేసేందుకు అస్మాన్‌గఢ్ డిఇ విష్ణువర్ధన్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు. శాఖ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునే క్రమంలో అధికారులు, సిబ్బంది ఆదివారం సెలవు రోజున కూడా విశ్రాంతి లేకుండా క్షేత్రస్థాయిలో విస్తృతంగా బిల్లుల వసూళ్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. బకాయిలు చెల్లించకుండా కొనసాగుతున్న విద్యుత్ వినియోగదారులను గుర్తించి ఇంటింటికీ వెళ్లి బిల్లులు చెల్లించేలా అవగాహన కల్పించారు. స్పందించి బకాయిలు చెల్లించిన వారి నుంచి వసూళ్లు చేపట్టగా, నిర్లక్ష్యం చేసిన వినియోగదారుల విద్యుత్ కనెక్షన్లను నిబంధనల ప్రకారం నిలిపివేశారు. భారీ బకాయిల




వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిసింది. శాఖకు నిర్దేశించిన రెవెన్యూ లక్ష్యాలను సాధించేందుకు సెలవు దినాన కూడా సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేయడం గమనార్హం. బకాయిలు పేరుకుపోకుండా వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించి సహకరించాలని అధికారులు కోరుతున్నారు. ఇదే తరహా ప్రత్యేక వసూళ్ల కార్యక్రమాలు రానున్న రోజుల్లోనూ కొనసాగనున్నట్లు సమాచారం.

## తెలంగాణ జాగృతికి కొత్త అధ్యక్షురాలు

(హైదరాబాద్, ఇదీ సంగతి)



తెలంగాణ జాగృతికి రాష్ట్ర అధ్యక్షురాలిగా మారిపల్లి మాధవి నియామితులయ్యారు. తక్షణమే అమల్లోకి వస్తుందని కవిత సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రెండు దశాబ్దాలుగా సంస్థను విజయవంతంగా నడిపించిన కల్వకుంట్ల కవిత ఇకపై ఫౌండర్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వర్తించనుండగా.. రాష్ట్ర అధ్యక్షురాలిగా మారిపల్లి మాధవిని నియమించారు. తెలంగాణ ఆత్మగౌరవం, సాంస్కృతిక పరిరక్షణ, బతుకమ్మ సంస్కృతిని ప్రపంచవ్యాప్తం చేయడంలో కీలక పాత్ర పోషించిన తమ సంస్థ.. కొత్త నాయకత్వంలో తన కార్యకలాపాలను మరింత విస్తరించనుందని కవిత వెల్లడించారు.

జనం కోసం.. అక్షర సమరం
ఇదీ సంగతి
స్పెషల్ ఎడిషన్
Epaper.Edisangathi.com
సంపుటి: 4 - సంచిక: 334 | 27 జులై 2026 | సోమవారం | 4 పేజీలు



# రియన్స్ కాలేజీ ఘటనపై..
# సమగ్రంగా విచారణ జరపాలి

(మర్రి కిరణ్, ఇదీ సంగతి)

నిజామాబాద్ నగరంలోని 4వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన రియన్స్ హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీ ఘటనలో ఎలాంటి సంబంధం లేకపోయినా అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నాయకులపై అక్రమ కేసులు బనాయించడాన్ని ఆ సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బానోత్ రఘురాం మాట్లాడారు. రియన్స్ కాలేజీ ఘటనపై సమగ్రంగా, నిష్పక్షపాతంగా న్యాయ విచారణ జరిపించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ను డిమాండ్ చేశారు.కేవలం కాలేజీ యాజమాన్యం ఇచ్చిన ఏకపక్ష సమాచారం ఆధారంగానే కేసులు పెట్టడం సరికాదన్నారు., ఏదైనా ఘటనపై కేసు నమోదు చేసే ముందు సంబంధిత సీసీటీవీ ఫుటేజ్‌ను పూర్తిస్థాయిలో పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరమే పోలీసులు చర్యలు తీసుకోవాలి అని అన్నారు. కానీ కాలేజీ యాజమాన్యం చెప్పిన ఏకపక్ష సమాచారం ఆధారంగా విద్యార్థి సంఘాల నాయకులపై చట్టవిరుద్ధంగా కేసులు నమోదు చేయడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆ సంఘటనలో ఏఐఎస్ఎఫ్‌కు చెందిన ఒక్క నాయకుడు కూడా లేకపోయినా, ఎఫ్ఐఆర్‌లో సంఘం పేరును చేర్చి బెదిరింపులు, భౌతిక దాడి చేసినట్లు ఆరోపణలు నమోదు చేయడం పూర్తిగా అవాస్తవం, అన్యాయం అని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుండి విద్యా రంగ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న జాతీయ విద్యార్థి సంఘాలపై తప్పుడు సమాచారం ఆధారంగా కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. రియన్స్ కాలేజీ ఘటనపై నిష్పక్షపాతంగా న్యాయపరమైన విచారణ జరిపించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను డిమాండ్ చేశారు. అలాగే, ఏఐఎస్ఎఫ్ సంఘానికి ఎలాంటి సంబంధం లేకున్నా ఎఫ్ఐఆర్‌లో సంఘం పేరును నమోదు చేయడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని, దీనిపై రియన్స్ కాలేజ్ యాజమాన్యం వెంటనే ఏఐఎస్ఎఫ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాలేజీ యాజమాన్యంపై పరువు నష్టం దావా సహా అన్ని న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న జాతీయ విద్యార్థి సంఘాలపై ఇలా తప్పుడు కేసులు నమోదు చేసే ధోరణిని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏ ఐ ఎస్ యఫ్ జిల్లా అధ్యక్షుడు సుబోధ్ కోశాధికారి అనూష సహాయ కార్యదర్శి కుషాల్ తదితరులు పాల్గొన్నారు

## ఐదు కిలోల గంజాయి పట్టివేత

(నిజామాబాద్ క్రైం, ఇదీ సంగతి)

రుద్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు. సోమవారం రుద్రూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జూలై 26న మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో గంజాయి తరలిస్తున్నారనే సమాచారం మేరకు రుద్రూర్ పోలీసులు అంబం రోడ్డు వద్ద ఉన్న హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో రెండు వేరు వేరు ద్విచక్ర వాహనాలపై అనుమానాస్పదంగా వస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. వారి వాహనాలలో పెట్రోల్ ట్యాంక్ కవర్లలో ప్లాస్టిక్ కవర్లలో దాచిన గంజాయిని గుర్తించారు. ఒకరి వద్ద 3 కిలోలు, మరొకరి వద్ద 2 కిలోలు మొత్తం 5 కిలోల గంజాయి లభించిందని పేర్కొన్నారు. అరెస్ట్ అయిన నిందితులను బీహార్ రాష్ట్రానికి చెందిన బల్వంత్ కుమార్ సింగ్ (37), కోటగిరి మండలంలోని వినాయక్ నగర్ కు చెందిన కర్నెల్లి సంజీవ్ (37) గా పోలీసులు గుర్తించారు. విచారణలో బల్వంత్ కుమార్ సింగ్ కొంతకాలంగా కామాకి రైస్ మిల్లులో పనిచేస్తున్నట్లు, సుమారు



మూడు సంవత్సరాల క్రితం కోటగిరిలోని బాలాజీ రైస్ మిల్లులో పనిచేస్తున్న కర్నెల్లి సంజీవ్ తో పరిచయం ఏర్పడినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఇద్దరూ కలిసి రైస్ మిల్లుల్లో పనిచేసే హమాలీలకు గంజాయి విక్రయించి డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. బల్వంత్ కుమార్ సింగ్ బీహార్ కు చెందిన రాహుల్ అనే వ్యక్తి వద్ద నుంచి గంజాయి తీసుకువచ్చి, సంజీవ్ తో కలిసి రైస్ మిల్లుల్లో పనిచేసే హమాలీలకు విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ విధంగా వచ్చిన డబ్బును ఇద్దరూ పంచుకునేవారని పోలీసులు తెలిపారు. వీరికి గంజాయి సరఫరా చేసిన బీహార్ కు చెందిన రాహుల్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రుద్రూర్ సీఐ కృష్ణ, ఎస్సై మనోజ్ కుమార్, కోటగిరి ఎస్సై శ్రీనివాస్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ప్రజావాణికి 166 ఫిర్యాదులు



(నిజామాబాద్, ఇదీ సంగతి)

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 166 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

27 జులై 2026 | సోమవారం | హైదరాబాద్ | 4 పేజీలు



# కాసేపట్లో.. నగరంలో భారీ వర్షం

**- కాసపేట్లో భారీ వర్షం - ఒకే సారి ఉద్యోగులను వదలొద్దు - ఐటి సంస్థలను కోరిన పోలీసులు**

(సయ్యద్ మొబిన్, ఇదీ సంగతి)

హైదరాబాద్ నగరంలో సోమవారం భారీ వర్షాలు పడే అవకాశం వుందని వాతావరణ శాఖ చెప్పిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తం అయ్యారు .. ఐటీ కంపెనీల్లో పని చేసే ఉద్యోగులు.. ఒకేసారి బయటకు రావొద్దని.. ఒకేసారి ఉద్యోగులను వదలొద్దని ఐటి సంస్థలను పోలీసులు కోరారు .. విడతల వారీగా.. సమయం తీసుకుని ఒక్కొక్కరుగా బయటకు రావాలని ఐటీ కంపెనీలకు సూచించింది. కొంత సమయం తీసుకుని.. విడతల వారీగా పంపించే విధంగా ఎర్లీ లాగ్ అవుట్ విధానాన్ని అమలు చేయాలని ఐటీ కంపెనీలకు సూచించింది


*భారీ వర్షాల హెచ్చరికలతో.. ట్రాఫిక్ రద్దీ పెరిగి..*

అత్యవసర సేవలకు అంతరాయం ఏర్పడుతుందని.. వర్షం నీరు నిలిచే ప్రాంతాల్లో సహాయ చర్యలు చేపట్టటానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్పష్టం చేసింది ట్రాఫిక్ డిపార్ట్ మెంట్. ఈ పరిణామాలు అన్నింటినీ దృష్టిలో ఉంచుకుని.. ఉద్యోగులను ముందస్తుగా ఇళ్లకు వెళ్లే విధంగా టైం షెడ్యూల్ మార్చాలని సూచిస్తూ.. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఐటీ కంపెనీలకు లేఖ రాసారు . గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్, మాదాపూర్, రాయదుర్గం, కొండాపూర్, నానక్ రాంగూడ ఏరియాల్లోని ఐటీ కంపెనీలు అన్నీ.. ఈ సూచనలు, సలహాలు పాటించాలని కోరింది.

## పోలీసుల మీదికి కారు ఎక్కించిన డ్రగ్స్ ముఠా

(సయ్యద్ మొబిన్, ఇదీ సంగతి)

డ్రగ్స్ ఉన్నాయనే సమాచారం మేరకు తనిఖీ చేస్తున్న  పోలీసులపై కారు దూసుకెళ్లిన ప్రమాదం లో కానిస్టేబుల్ కాలు విరిగింది ఈ ఘటన  అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.. ఆదివారం సాయంత్రం అబిడ్స్ ప్రాంతంలో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ తమ సిబ్బందితో కలిసి వెళ్ళాడు .కారు రాగానే, ఓ వ్యక్తి కారులో ఉన్న వారికి ఒక డ్రగ్స్ ప్యాకెట్‌ను అందించాడు. పోలీసులు వెంటనే ప్యాకెట్ ఇచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. కానీ కారులో ఉన్న హుస్సేనీ ఆలమ్‌కు చెందిన సైఫ్ కారును పక్కకు తీస్తున్నట్లుగా చేసి ఒక్కసారిగా కారును రివర్స్ చేసి తప్పించుకునేందుకు యత్నించాడు. ఈ క్రమంలో అడ్డుకోబోయిన కానిస్టేబుల్ మహేందర్ యాదవ్ కాలుపై నుంచి




కారును పోనిచ్చాడు. అనంతరం కారుతో వేగంగా పారిపోతుండగా, ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ బృందం అతడిని వెంటాడి అఫ్జల్‌గంజ్ వద్ద అడ్డుకుంది. ఈ ప్రక్రియలో ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, కానిస్టేబుల్ వంశీధర్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. కారు కాలుపై నుంచి వెళ్లడంతో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ మహేందర్ యాదవ్‌ను వెంటనే సోమాజిగూడ యశోద ఆసుపత్రికి తరలించారు.

## నెదర్లాండ్ యువతికి లైంగిక వేధింపులు

**● వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో ఘటన**

(హైదరాబాద్, ఇదీ సంగతి)

నెదర్లాండ్స్ నుంచి వచ్చిన ఓ యువతి వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ లో లైంగిక వేధింపులుఎదుర్కొంది.ఈ మేరకు బాధిత మహిళా గచ్చిబౌలి పోలీసులను కలిసి ఫిర్యాదు చేశారు.  నెదర్లాండ్స్ నుంచి భారత్‌కు వచ్చిన యువతి.. కొండాపూర్‌లో కో లివింగ్ హాస్టల్లో తన స్నేహితుడి తో  కలిసి ఉంటుంది. అక్కడ ఉంటున్న మరో యువ కుడు  తన పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని ఆరోపించింది. తాను నెదర్లాండ్స్‌కు వెళ్ళాక అక్కడ భారత రాయబార కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లుగా చెప్పింది . మూడు రోజుల క్రితం మళ్లీ హైదరాబాద్‌కు వచ్చిన బాధితురాలు.. గచ్చిబౌలి పోలీసులను కలిసి జరిగిన ఘటనపై పూర్తి వివరాలు వెల్లడించింది. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

సంపుటి: 4 - సంచిక: 334 | 27 జులై 2026 | సోమవారం | 4 పేజీలు

● ఆందోళనలో తల్లిదండ్రులు...
● ఛిద్రమవుతున్న జీవితాలు
● చితా ఫోర్స్ దాడితో
● రుద్రూర్‌లో వెలుగు చూసిన గంజాయి చెలామణి




## పల్లెను కబలిస్తున్న..

# మత్తు మహమ్మారి

(జగదీష్ టేక్మాల్, ఇదీ సంగతి)

**నగర యువతను మత్తులో ముంచెత్తిన గంజాయి దందా ఇప్పుడు పల్లెలకు పాకింది. పచ్చని పంట పొలాలతో వికసిల్లె గ్రామాల్లో మత్తు దందా చాప కింద నీరులా విస్తరించడం పై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంది.** మొన్నటి దాక పట్టణ ప్రాంతాల్లోనే గంజాయి అమ్మకాలు అక్రమ రవాణాల మీద ఉక్కుపాదం మోపుతూ వస్తున్న పోలీసులు ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోను గంజాయి చెలామణి డేగ కన్ను వేయాల్సిన పరిస్థితి వచ్చేసింది. చితాఫోర్స్ మెరుపుదాడితో రుద్రూర్‌లో గంజాయి చెలామణి వెలుగులోకి వచ్చింది. పాడి పంటలకు కేరాఫ్‌గా ఉండే రుద్రూర్‌లో ఓ రైస్‌మిల్ కేంద్రంగా గంజాయి అమ్మకాలు వెలుగు వచ్చాయి. గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్న సమాచారంతో సీసీఎస్ పోలీసులు మెరుపుదాడి చేశారు. (మిగతా2లో)

---

### కేటీఆర్‌ను జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల

(నిజామాబాద్, ఇదీ సంగతి)



నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 24న కేటీఆర్ జన్మదినం సందర్భంగా గణేష్ వ్యక్తిగత కార్యక్రమాల కారణంగా అందుబాటులో లేకపోవడంతో,సోమవారం కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### బాల్కొండ మండల విద్యా

## శాఖ అధికారి సస్పెన్షన్

(నిజామాబాద్, ఇదీ సంగతి)

బాల్కొండ మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ సస్పెన్షన్ చేశారు, వివరాలలోకి వెళ్తే ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు ఇవ్వవలసిన మెటీరియల్ ఉపాధ్యాయులకు ఇచ్చిన విషయంలో ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపణల నేపథ్యంలో బాల్కొండ మండల విద్యాశాఖ అధికారి ని సస్పెండ్ చేస్తున్నట్టు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు, పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు మదన్మోహన్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.

## ఏబీవీపీ కాగడాల ర్యాలీ




(నిజామాబాద్, ఇదీ సంగతి)

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఏబీవీపీ నగరంలో కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ చౌరస్తా నుంచి ఎల్లమ్మగుట్ట చౌరస్తాలోని కార్గిల్ విజయస్థూపం వరకు ఈ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకుడు నవీన్ మాట్లాడుతూ.. కార్గిల్ వీరుల చూపిన ధైర్యసాహసాలు దేశప్రజల గుండెల్లో నిలిచిపోయాయని పేర్కొన్నారు. దేశం కోసం పోరాడేందుకు ప్రతిఒక్కరూ సంసిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

ఇదీ సంగతి
జనం కోసం.. అక్షర సమరం

# నగరంలోని బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే ధన్‌పాల్..

(నిజామాబాద్ ఇదీసంగతి)

నగరంలో ఆదివారం బోనాల పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెలంగాణ గెజిటెడ్ సంఘం ఆధ్వర్యంలో పాత కలెక్టరేట్ మైదానంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం మహాలక్ష్మినగర్‌లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో కూడా ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించగా, పోతరాజుల విన్యాసాలు, డప్పు కళాకారుల ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ, తెలంగాణ



సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందదాయ కమన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థిం చినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, తెలంగాణ గెజిటెడ్ సంఘం ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

## క్వీజ్ పోటీలో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని

(నిజామాబాద్ ఇదీసంగతి)



మాక్లుర్ మండలం మదన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని తేజస్వి క్వీజ్ పోటీలో మాక్లుర్ మండలంలో మండల్ లో మొదటి టాఫార్ సాధించడం జరిగింది ఇందులో భాగంగా ఉపాధ్యాయులు మెరుగైన విద్య అందిస్తున్నరాని కుటుంబ సభ్యులు తోగర్ల సంజీవ్, సమత, తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాస లావణ్య, ఉప సర్పంచ్, రాస మహేష్, ఉపాధ్యాయులు నారాయణ సర్, పాల్గొన్నారు

## వర్షాలు సమృద్ధిగా కురవాలని ఉమామహేశ్వర ఆలయంలో పూజలు

(నిజామాబాద్ ఇదీసంగతి)

ప్రతి సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడాలని ఉమ్మెడ గ్రామాభివృద్ధి ఆధ్వర్యంలో ఉమామహేశ్వర ఆలయం పూజలు అభిషేకాలు నిర్వహించి గోదావరి నీళ్ళతో అభిషేకం చేసి వర్షాలు సమృద్ధిగా గురువాలని పాడిపంటలు పండాలని శివుని కోరుకున్నారు. గత ప్రతి సంవత్సరం ఈ ఆచారాన్ని కొనసివేస్తున్న ఉమ్మెడ సర్పంచ్. ఉప సర్పంచ్.గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.



## మన్ కీ బాత్ వీక్షించిన అర్బన్ ఎమ్మెల్యే



(నిజామాబాద్ ఇదీసంగతి)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 136వ “మన్ కీ బాత్” కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ఆదివారం పార్టీ జిల్లా కార్యాలయంలో వీక్షించారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు నివాళు లర్పించి, భారత సైనికుల ధైర్యసహసాలను ప్రధానమంత్రి కొనియాడారు. “ఆత్మనిర్భర్ భారత్” రక్షణ రంగం, గురించి మాట్లాడుతూ స్వదేశీ యుద్ధనౌక ఐఎన్ఎస్ మహేంద్రగిరి, డిఆర్డిఓ అభివృద్ధి చేస్తున్న రక్షణ సాంకేతికతలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ ‘మన్ కీ బాత్’ రాజకీయ కార్యక్రమం కాదని, దేశంలో స్ఫూర్తిదాయకమైన వ్యక్తులు, జాతీయ విలువలు, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి అనే అంశాలను ప్రజలకు చేరవేసే వేదిక అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ప్రధాన కార్యదర్శి, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ,మహిళా మోర్చ అధ్యక్షురాలు వనిత, యువ మోర్చా అధ్యక్షులు వంశీ, మైనార్టీ మోర్చా జస్పాల్ సింగ్, కార్పొరేటర్లు బెల్లాల్ శశాంక్, మఠం పవన్, జ్యోతి మురళి, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, మమత శివ, యువ మోర్చా రాష్ట్ర నాయకులు విజయ్, పవన్ ముందడ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల నాయకులపై తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలి

(నిజామాబాద్ ఇదీసంగతి)

ప్రగతిశీల ప్రజాసౌమ్య విద్యార్థి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నగరంలోని కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమా న్ని ఉద్దేశించి పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఆర్. గౌతం కుమార్,జిల్లా కార్యదర్శి ప్రిన్స్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థి ఉద్యమాన్ని అణచివే యడానికి కుట్రలు జరుగుతున్నాయని అన్నారు, విద్యార్థి సంఘాల నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ,విద్యార్థి సంఘాల నాయకులపై మోపిన అక్రమ కేసులను పి డి ఎస్ యూ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జిల్లాలో నిర్బంధంపై రాష్ట్ర ప్రభుత్వం,కాంగ్రెస్ పార్టీ మీకా లు స్పందించాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్ కు వ్యతిరేకంగా జరిగిన రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చా యని బంద్‌కు సహకరించాలని కోరుతూ బంద్ సం దర్భంగా నగరంలోని రెయన్స్ హోటల్ మేనేజ్మెం ట్ కాలేజీకి వెళ్లగా అక్కడ మీరు మా కాలేజీలకే వస్తా రా మేము బందు చేయము అని అంటూ విద్యార్థి సంఘ నాయకుల నాయకులపై దౌర్జన్యానికి పూనుకున్నారు, నీట్ పేపర్ లీక్ అవుతే మాకేంటి ? పిరికి వాళ్ళు ఆత్మహత్యలు చేసుకుంటారు అంటూ ఎగతాళి చేస్తూ బంద్ కు సహకరించాం, పోలీస్ కమిషనర్ మాకు బాగా తెలుసని వారి ఇంటి దగ్గర ఫంక్షన్స్ అన్ని మేమే చేస్తాం బంద్ కు మేం సహకరించాం అన్నారు. బంద్ చేయమని అంటే డబ్బులు అడిగామని ఆరోపణ చేస్తూ కేసులు పెడతామని చేతులు విరిగాయని కాళ్ళు విరిగాయని లు తీసుకువచ్చి కేసులు పెడతామని యాజమాన్యం బెదిరించింది. నిన్నటి దేశవ్యాప్తంగా జరుగుతున్న విద్యార్థి ఉద్యమాన్ని గిట్టని కొందరు నిన్న మీడియా ముసుగులో తప్పుడు వార్తలు రాశారు. తప్పుడు కేసులు బనాయించిన యాజమాన్యం కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని అలాగే ఈ ఘటన పైన సిపి విచారణ జరిపి తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు కేసులకి భయపడి విద్యార్థి ఉద్య మం ఏనాడు వెనకడుగు వేసిన దాఖలాలు లేవని వారు తేల్చి చెప్పారు. రియాన్స్ హోటల్ మేనేజ్మెంట్ కాలేజ్ చేస్తున్న తప్పుడు దందాలను వెలికి తీస్తామని కచ్చితంగా దానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు ఆకాష్, మనోజ్, పవన్, భవాని, శ్రీకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెను కబళిస్తున్న..
# మత్తు మహమ్మారి..!

(మొదటి పేజీ తరువాయి)

ఈ దాడిలో సుమారు 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.మహారాష్ట్ర ప్రాంతం సరిహద్దులోని ఉండడంతో అక్కడి నుంచి ఎండు గంజాయి ని ఫ్యాకెట్ ల రూపం లో తెచ్చి రుద్రూర్ పరిసరాల్లో ఉన్న రైస్ మిల్లులో పనిచేస్తున్న కూలీలకు గంజాయి విక్రయిస్తున్నారు. నిజామాబాద్ బోధన్ ఆర్మూర్ లాంటి పట్టణ ప్రాంతాల్లో గంజాయి చెలామణి దశాబ్దాలుగా సాగుతుంది గతంలో సాగు తో పాటు రవాణా సాగే గ్రామీణ ప్రాంతాల్లో చెలామణి ఉండేది కాదు కానీ సాగు ...రవాణా లపై ఉక్కుపాదం పడడం తో అదుపులోకి వచ్చేసింది.కానీ గత పదేళ్లుగా ఆర్మూర్ ఏరియా లో బీమ్ గల్ మోర్తాడ్ కమ్మర్ పల్లి మెండోరా ముప్కాల్ వేల్పూర్ లాంటి ప్రాంతాల్లోకి గంజాయి అమ్మకాలు మొదలయ్యాయి ముఖ్యంగా యువత ను టార్గెట్ గా చేసుకొని గంజాయి అమ్మకాలు సాగేవి ఈ పంట సాగు కు ఎంతో ఖ్యాతి గాంచిన ఈ ప్రాంతాల్లో మత్తు మహమ్మారి ఆనతి కాలంలోనే ప్రబలింది. ఈ ప్రాంతాల్లో గంజాయి దందా నియంత్రించడానికి కఠిన కార్యచరణ అమలు చేస్తున్నారు కానీ ఇప్పుడు రుద్రూర్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు వెలుగులోకి రావడంతో పోలీసులే కాదు ఆబ్కారీ అధికారులు సైతం అప్రమత్తం అయ్యారు.

***ఆందోళనలో తల్లిదండ్రులు... ఛిద్రమవుతున్న జీవితాలు***

చదువుకుని ప్రయోజకులై తమను ఆదుకుంటార”ని కలలు కనే తల్లిదండ్రులకు ఈ గంజాయి ఘాటు కన్నీటిని మిగులుస్తోంది. చిన్న వయసులోనే మత్తుకు బానిసవుతున్న యువత, క్షణికావేశంలో నేరాల బాట పడుతోంది. ఒక్కసారి గంజాయికి అలవాటు పడిన యువత మానసికంగా, శారీరకంగా కుంగిపోయి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. పల్లెల్లో ఈ సంస్కృతి పెరుగుతుండటంతో కన్న తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు తలచుకుని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో గంజాయి మూలాలను తుదముట్టించేందుకు అధికారులు మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పరీక్షల సంస్కరణల కోసం నందన్ నీలేకణి నేతృత్వంలో ఉన్నత స్థాయి టాస్క్ ఫోర్స్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ

(నిజామాబాద్ ఇదీసంగతి)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశంలోని పరీక్షా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావడానికి హై పవర్డ్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ టాస్క్ ఫోర్స్‌కు ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకణి అధ్యక్షత వహించనున్నారు. దేశవ్యాప్తంగా పరీక్షల విశ్వసనీయతపై వ్యక్తమైన ఆందోళనలు, ఇటీవల విద్యార్థుల నిరసనల నేపథ్యంలో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. భారత పరీక్షా వ్యవస్థను మరింత విశ్వసనీయంగా, పారదర్శకంగా, సాంకేతికత ఆధారితంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సూచనలు చేయడం ఈ టాస్క్ ఫోర్స్ ప్రధాన బాధ్యతగా ఉంటుంది.

## శ్రీరాంసాగర్ బ్యాక్‌వాటర్‌లో యువకుల గల్లంతు ...ఘటనా స్థలానికి సీపీ సాయిచైతన్య



(నిజామాబాద్ ఇదీసంగతి)

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ (ఎస్సారెస్పీ) పరిధిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రాజెక్ట్ బ్యాక్‌వాటర్‌లో సరదాగా గడిపేందుకు వెళ్లిన ఐదుగురు యువకుల్లో నలుగురు నీట మునిగి గల్లంతయ్యారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. సమాచారం అందుకున్న వెంటనే నిజామాబాద్ పోలీస్ కమిషనర్ (సీపీ) సాయి చైతన్య అప్రమత్తమయ్యారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ప్రాజెక్ట్ బ్యాక్‌వాటర్ ప్రాంతంలో ప్రమాదం జరగడానికి దారితీసిన పరిస్థితులపై స్థానికులను, అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గల్లంతైన యువకుల ఆచూకీ కోసం గజఈతగాళ్లు, రెస్క్యూ టీమ్‌ల సహాయంతో పోలీసులు తీవ్రంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు.సిపి వెంట ఆర్మూర్ ఏసిపి, సీఐ,? ఎస్సై?లు ఇతర అధికారులు ఉన్నారు.